తెలుగు కలర్ చిత్రాల చరిత్రలో తొలి సూపర్‌స్టార్

# శోభన్‌బాబు

**The First Phenomenon of Telugu Film Industry**

## సమగ్ర బాక్సాఫీస్ చరిత్ర



వెండితెర వేడుక వీరుడు
శ్రీ శోభన్‌బాబు గారి
75వ జన్మదిన వజ్రోత్సవ వేడుకల
శుభాకాంక్షలు

సమర్పణ : ఆంధ్రప్రదేశ్ శోభన్‌బాబు సేవాసమితి



<u>బయో-డేటా</u>

| | | |
|---|---|---|
| అసలు పేరు | : | ఉప్ప శోభనా చలపతిరావు |
| పుట్టినతేది | : | 14/01/1937 |
| తండ్రిపేరు | : | శ్రీ సూర్యనారాయణ |
| తల్లి | : | శ్రీమతి రామతులసి |
| తమ్ముడు | : | సాంబశివరావు |
| చెల్లెళ్ళు | : | 1. నిర్మల 2. ధనరంగా 3. ఝాన్సీ |
| పుట్టిన ఊరు | : | చిన నందిగామ గ్రామం |
| | | కృష్ణాజిల్లా మైలవరం తాలుకా |
| ఎలిమెంటరీ స్కూలు విద్య | : | చిన్న నందిగామ |
| హైస్కూల్ విద్య | : | మైలవరంలో |
| ఇంటర్ చదివింది | : | విజయవాడ |
| బి.ఎస్.సి. చదివినది | : | ఎ.సి. కాలేజి, గుంటూరు |
| వివాహము జరిగిన తేది | : | 15 మే, 1958 |
| శ్రీమతి | : | శాంతకుమారి |
| కుమారుడు, కోడలు | : | కరుణ్ శేషు, విజయ |
| కుమార్తెలు, అల్లుళ్ళు | : | 1. మృదుల - శరత్ |
| | | 2. ప్రశాంతి - అనిల్ కుమార్ |
| | | 3. నివేదిత - విష్ణువర్ధన రావు |
| మనువరాళ్లు | : | శోభన |
| మనుమలు | : | సందేశ్, సంకల్ప్ |

శోభన్‌బాబు గారి పూర్తి పేరు ఉప్ప శోభనా చలపతిరావు, అయితే ఇంట్లోనూ, మిత్రులంతానూ "శోభన్‌బాబు" అని పిలుస్తుండేవారు, ఆ పేరే తర్వాత ప్రేక్షకులకు అభిమాన కథానాయకుడి పేరు శోభన్‌బాబుగా మార్చుకున్నారు.

**బ్లాక్ & వైట్ సినిమా అయినా కలర్ సినిమా అయినా తన విలక్షణమైన సలక్షణ నటనతో పాత తరానికే కాదు కొత్త తరానికి కూడా 'సొగ్గాడు' అనిపించుకున్న నటభూషణ శోభన్‌బాబు గురించి తేజకోసం ప్రముఖ సినీ జర్నలిస్ట్ ఇమంది రామారావు అందిస్తున్న కథనం**

## వైవిధ్యమైన చిత్రాలు... అనేక ఆణిముత్యాలు

సపోర్టింగ్ రోల్స్ వేసినా... ఆడపడుచు, పుణ్యవతి, విచిత్ర కుటుంబం, గూఢచారి 116, దొంగలున్నారు జాగ్రత్త, పొట్టి ప్లీడరు, కలిసిన మనసులు, విచిత్ర కుటుంబం, ఇద్దరమ్మాయిలు (గతంలో చదువుకున్న అమ్మాయిలు) ఇలా ప్రతి సినిమాలోనూ పాత్ర నిడివి చిన్నదైనా, పెద్దదైనా తన పాత్రకు 'న్యాయం' చేయడంలో తపించేవాడు. శోభన్ నట జజీటవితంలో ఓ మెరుపు గూఢచారి 116 అయితే, ఓ మలుపు మానవుడు-దానవుడు. ఓ అందమైన మజిలీ 'తాసీల్దారుగారమ్మాయి'. ఆ తర్వాత వెనక్కు తిరిగి చూసుకోవలసిన సందర్భం రాలేదు.

అనేక వైవిధ్యమైన చిత్రాలు చేశాడు. భక్త శబరి, దైవబలం, సీతారామ కళ్యాణం, లవకుశ, ఆడపడుచు, పుణ్యవతి, బంగారు చెల్లెలు, వీరాభిమన్యు, పసిడి మనుసులు, విచిత్ర దాంపత్యం, మానవుడు -దానవుడు, కోడెనాగు, బుద్ధిమంతుడు, తాసీల్దారుగారమ్మయి, చక్రవాకం, సోగ్గాడు, మంచి మనుషులు, జీవజ్యోతి, జీవితనౌక, రాధాకృష్ణ, బాబు, రాజా, సంపూర్ణరామాయణం, కురుక్షేత్రం, ఎంకి-నాయుడుబావ, ఇల్లాలు-ప్రియురాలు, ఇల్లాలు, కార్తీకదీపం, శ్రావణసంధ్య, జేబుదొంగ, మహారాజు, దీపారాధన, స్వయంవరం, గోరింటాకు, బలిపీఠం, జీవనతరంగాలు, మల్లెపువ్వు, చెల్లెలికాపురం, పుట్టినిల్లు-మెట్టినిల్లు, గంగ-మంగ, బంధం, జాకీ, ఇలా చెప్పకుంటూ పోతే అన్నీ ఆణిముత్యాలే! దేనికదే సాటి. ఏ పాత్రలోనూ నటించలేదు... జీవించాడు. అదే శోభన్ ప్రత్యేకత!

## ఇద్దరు భార్యలున్నా ఓకే!

మన తెలుగు సినిమాలకు కొన్ని పరిధులున్నాయి. హీరో ఆదర్శవంతంగా ఉండాలి. ఏకపత్నీవ్రతుడై ఉండాలి. ఇద్దర్ని ప్రేమిస్తే ఆ సినిమా ఫ్లాప్. అటువంటి స్థితిలో శోభన్ లేడీస్ ఫాలోయింగ్‌ను పెంచుకున్నాడు. ఇద్దరు హీరోయిన్ల సినిమాలకు శోభనే ట్రెండ్‌సెట్టర్, మహిళలూ తలూపేశారు. శోభన్ అంతటి అందగాడూ, సౌమ్యుడూ, అయినా మంచి మనిషికి ఇద్దరు హీరోయిన్లు ఉంటే తప్పేంటి? అనే ఎదురుప్రశ్న వేశారు. ఇద్దరు హీరోయిన్లతో నటించిన ప్రతి చిత్రాన్నీ ఆదరించారు. నిన్నటి 'ఏవండీ ఆవిడొచ్చింది!, అడవిదొర' చిత్రం దాకా నిజంగా ఇది అద్భుతమే! శోభన్‌తో నటించిన అందరి హీరోయిన్లతోనూ కెమిస్ట్రీ కుదిరింది. ఇది అరుదైన విషయం. ఎవరికి వారే నాతో నటించినప్పుడు అందంగా ఉంటాడు. అని గొప్పగా చెప్పకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఒకసారి సుహాసిని 'శోభన్‌బాబు ఈజ్ మై హీరో' అంది ముఖ్యంగా శోభన్ 'నటన'లోని లాలిత్యం వారినేకాదు మహిళా ప్రేక్షకుల్నే కట్టిపడేసేది.

శోభన్‌బాబుకు సీనియర్స్ అంటే విపరీతమైన భయభక్తులు, ముఖ్యంగా ఎన్‌టి రామారావు పట్లా, దర్శకుడు విక్టరీ మధుసూదనరావు పట్లా ప్రత్యేకమైన ప్రేమాభిమానాలు చూపించేవాడు. రామారావుగా సీతారామ కళ్యాణం, లవకుశ సినిమాల్లో లక్ష్మణుడు, శత్రుఘ్నుడు, పాత్రలిచ్చి ప్రోత్సహిస్తే, మధుసూదనరావు 'వీరాభిమన్యు' చిత్రంతో గొప్ప బ్రేక్‌నిచ్చి హీరో 'స్టార్‌డమ్'ని క్రియేట్ చేశారు. అక్కినేని నటించిన రెగ్యులర్ సంస్థలు కొన్ని ఆ తర్వాత శోభన్‌తో సినిమాలు చేయడం ప్రారంభించాయి. చిత్రమేమిటంటే ఏ రోజూ తనకు ఫలానా సినిమా కావాలని ఆశించలేదు. వచ్చినవారిని నిరాశా పరచలేదు. నిర్మాత, దర్శకులతో సత్సంబంధాలు నెరపడంలో శోభన్‌బాబు తీరు ఆదర్శనీయం. ఎవర్నీ నొప్పించేవాడు కాదు, అలాగని తాను బాధపడేవాడూ కాదు. ఆ రోజుల్లోనే ఫిలసాఫికల్ థింకింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ఆచరణలో చూపించేవారు.

## సూక్ష్మగ్రాహి.. దూరదృష్టి!

కనిపించడు గానీ ఎప్పుడూ 'అంతర్మథనం' చేసుకోనేవాడు, శోభన్‌లో గొప్ప గుణం హీ నెవర్ స్పీక్స్ బ్యాడ్, ఎవర్ని గురించి, ఎటువంటి సందర్భంలోనూ 'చెడు'గా మాట్లాడిన సంఘటన ఒక్కటీ లేదు. ఒకరోజు సడన్‌గా సినీ హెరాల్డ్ ఆఫీసుకొచ్చారు. అప్పుడు వరుసగా సినిమాలు ఫెయిలవుతున్నాయి. అదో సీజన్, ఇంకా నవలా చిత్రాలు మొదలు పెట్టలేదు. (తాసీల్దారుగారమ్మాయి తప్ప) ఇంటికి వెళదాం రండి! అన్నారు. మీ పని పూర్తయ్యేకే బయల్దేరుదాం అన్నారు. అంత గొప్ప నిరాడంబరత, ఇంటికి వెళ్లాం, పేరుకు తగ్గట్టే శోభన్‌బాబు ఇల్లు శాంతంగా, ప్రశాంతంగా ఉంది. ఆ రోజు మనసు పరిచి మాట్లాడుకున్నాం. ఫెయిల్యూర్స్ మనిషిని డిస్ట్రబ్ చేస్తాయి. పరిపరి విధాల ఆలోచించడం సహజమే! కానీ, సున్నితమైన భావాల్ని సునాయాసంగా ప్రదర్శించగల సహజనటుడు, ఫ్యూచర్ హీరో! మహిళల హీరో! క్రమశిక్షణగల నటుడిగా, మంచి మనిషిగా కూడా కొండంత భవిష్యత్ ఎదురుగా కనిపించింది. అదే చెప్పాను ఆ సందర్భంలో, అయితే ఆయన సడన్‌గా...

"రామారావ్! ప్రపంచంలో అన్నింటికంటే భయంకరమైన వ్యాధి ఏది?" అనడిగారు.

"ఇంకేముంది... కుష్టువ్యాధి" అన్నాను. (నాటికి ఎయిడ్స్ ప్రచారంలో లేదు)

"కాదు... కీర్తి, ఈ ప్రపంచంలో 'కీర్తి కండూతి'ని మించిన భయంకరమైన వ్యాధి మరోటి లేదు. దాన్ని జయించాలి. మనం మానవులం, జయించగలమా? ఒకవేళ జయించలేకపోతే ఆ బాధను భరించగలమా?" అన్నారు సాలోచనగా.

నిజమే! కీర్తి కాంక్ష దుర్భరమైనది. దాన్ని జయించడం కష్టం! అన్నాను. దాన్ని జయించే మార్గం కోసమే అన్వేషిస్తున్నాను. నా వల్ల ప్రొడ్యూసర్లూ, ఆ ప్రొడ్యూసర్ల వల్ల నేనూ ఇబ్బంది పడకూడదు. దీనికి మూలం 'విజయం' ఆ విజయం మన చేతుల్లో లేదు. సినిమా సమిష్టి కృషి. ఇది మాయా ప్రపంచం. ఎప్పుడు మనల్ని ఆకాశాకెత్తుతుతందో, ఎప్పుడూ పాతాళానికి అణగద్రొక్కేస్తుందో ఊహించడం కష్టం. సినిమాలకూ, పేరు ప్రతిష్టలకూ అతీతంగా ఉండాలి. ఎలా? ఆ రోజంతా అదే చర్చ.

ఆ చర్చలోనే బయటపడింది. శోభన్ (అప్పటికి రియల్ ఎస్టేట్ పేరైతే లేదు) రాజమండ్రి దోసకాయలపల్లిలో ల్యాండ్ కొన్నారనీ, మధురా ఫ్రాబ్రిక్స్, ఎంఆర్ఎఫ్ తదితర రెప్యూటెడ్ కంపెనీల్లో షేర్లు ఉన్నాయనీ, అనూకూలించలేదు అనుకున్నప్పుడు సినీ ఫీల్డులోంచి గౌరంగా తప్పుకోవాలి. తప్పుకున్న తరువాత గౌరవంగా బతకాలి. ఇదీ ఆయన ఆలోచన, శోభన్‌లో నేను గమనించింది. చిత్రమైన అలవాటుందాయనకు. దేన్నీ పట్టించుకున్నట్లు కనిపించరు. కానీ ప్రతి చిన్న విషయాన్నీ మైక్రోస్కోపిక్ లెన్స్‌లో చూసి విశ్లేషించుకుంటారు. గ్రహిస్తారు... ఆచరిస్తారు. బహుశా అందుకే అంతగొప్ప వ్యక్తి అయ్యారు. యాభై ఎనిమిది సంవత్సరాలకే రిటైర్ అవ్వాలన్న నిర్ణయం ఇండస్ట్రీలో హీరోగా ఎదుగుతున్న రోజుల్లోనే తీసుకున్నారు. భూమికింత విలువ పెరుగుతుంది, షేర్ మార్కెట్ ఇంత సంచలనం సృష్టిస్తుంది అనే విషయం ఆరోజుల్లోనే గ్రహించగలిగిన దార్శనికుడు!

## సరసుడూ... హాస్య ప్రియుడు...

శోభన్‌బాబు సెట్ బయట ఉంటే ఓ తీయని మధురమైన వాతావరణం చోటుచేసుకునేది. హీరోయిన్స్‌తో చాలా హెూమ్లీగా వ్యవహరించేవాడు. షూట్ చేయబోయే సన్నివేశానికి తగ్గ 'మూడ్' క్రియేట్ చేసేవాడని తర్వాత అర్థమయ్యేది. చిన్న నటులైనా, లోపల 'షూట్' జరుగుతుంటే వారికి కావాల్సినంత సమయం కేటాయించేవారు. ఆ సమయంలో ఇష్టులతో ఇష్టాగోష్ఠి. ఉమామహేశ్వరరావు గారని హిందీ మాష్టారు. ఆయనా హాస్యప్రియుడే! మేం చదివిన, విన్న జోక్స్ చెప్పడంలో పోటీ పడేవాళ్లం. ఆయన హాయిగా నవ్వుతుంటే వెన్నెల విరబూసినంత వేడుకగా ఉండేది. హీరోయిన్లకు వేషధారణ, ఆర్నమెంట్స్, మేచింగ్‌ల దగ్గర్నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ చెప్పకనే చెప్పేవారు. అందుకే వారు అంతగా అభిమానించేవారు. శోభన్ సరసన నటించిన హీరోయిన్లలో జయసుధ, వాణిశ్రీ, శారద, జయప్రద, సుహాసిని, శ్రీదేవి, జయచిత్ర, పోటీ పడేవాళ్లు. శోభన్‌లో నేను గమనించిందేమిటంటే... తను మాట్లాడవలసిన విషయాన్ని ఇతరులతో మాట్లాడించేలా చేసి, తాను 'సుప్రీమ్'నిలిచేవారు. నవ్వేవారన్నా, నవ్వించేవారన్నా... నవ్వుతూ మాట్లాడేవారన్నా ఇష్టపడేవాడు. బహుశా అందుకే కె.వి.చలం షూటింగున్నా లేకపోయినా దగ్గరుండేవాడు. స్పాంటేనియస్‌గా జోకులు పేల్చడంలో కె.వి.చలం గొప్పవాడు. అందుకే 'కె.వి.చలం ఈజ్ మై ఓపెన్ కామెడీ' అనేవారు. శోభన్ కె.వి.చలం మరణవార్త విన్న వెంటనే కుప్పకూలిపోయి పసిపిల్లాడిలా ఏడ్చారు. అందుకు స్పందిస్తూ 'ఆంధ్రభూమి'లో ఆర్టికల్ రాశాను. అది చదివి పులకించిపోయి "మళ్లీ ఏడిపించావ్ రామారావ్! బట్ నా ఆత్మను ఆవిష్కరించావ్!" అంటూ వెన్ను తట్టి అభినందించాడు.

## జయలలితకు పెద్దపీట

ఈ పీట వేసింది శోభనే, స్క్రీన్‌ప్లే అనే పత్రికను మిక్కిలినేని జగదీష్‌బాబు తీసుకొస్తూండేవారు. ఆయన మంచి జర్నలిస్టు, శోభన్ దగ్గర మంచి ర్యాపో ఉండేది. ఆయన పత్రికను ప్రమోట్ చేయడానికి ఆవిష్కరించబడ్డ శీర్షిక... 'నేనూ నా కథానాయికలూ', ప్రతి మాసం ఉత్కంఠ, ఎవర్ని గుంచి ఏం చెబుతారోనని. ఇటు పరిశ్రమలోనూ, అటు పాఠకుల్లోనూ అదే ఉత్కంఠ! అద్భుతంగా వచ్చిందా సీరియల్. అందరి గురించి చెబుతున్నాడు గానీ, జయలలిత

గురించి పోస్ట్‌పోన్ చేస్తూ వస్తున్నాడు. చివరికి సీరియల్ ముగించే ముందు అందరు హీరోయిన్లకీ ఒక మాసం కేటాయిస్తే జయలలితకు రెండు మాసాలు కేటాయించడం విశేషం! (జగదీష్‌బాబు... పరిటాల రవి మీద జరిగిన బాంబ్ బ్లాస్ట్ దాడిలో చనిపోయాడు).

జయలలిత ఎప్పుడూ ఏదో ఒక ఇంగ్లీషు నవల చదువుతూండేది. శోభన్‌తో షూటింగ్ ఉంటే చదవడం పక్కన పెట్టి మాట్లాడుతూండేది. ఆ మాటల్లో... పర్సనాలిటీ డెవలప్‌మెంట్, టైం మెయింటెనెన్స్, పి.ఆర్. ఎదుటి మనుషుల్ని చదవడం, డ్రెస్సింగ్, అడ్రెస్సింగ్, ఇటువంటి అంశాలు దొర్లేవి. ఎంత పెద్ద సీన్ పేపరిచ్చినా ఒకసారి వింటే మరి తిరిగి చెప్పాల్సిన అవసరం ఉండేది కాదు. ఎక్స్‌ప్రెషన్‌తో సైతం చెప్పేసేది. శోభన్ తెగ మెచ్చుకునేవారు. గడుసైంది. అమ్మో! అది తలకాయ కాదు... లైబ్రరీ... (అప్పటికింకా కంప్యూటర్లు రాలేదు) అంటూ ప్రశంసించేవారు. వారి మధ్య సున్నితమైన హాస్యంతో పాటు సుదీర్ఘమైన చర్చ కొనసాగేది. అదో గొప్ప మధురానుభూతి! లెనిన్‌బాబు (భరద్వాజ సోదరుడు, డైనమిక్ డైరెక్టర్) దర్శకత్వంలో 'డాక్టర్‌బాబు' చిత్రం షూటింగ్‌లో శోభన్‌బాబు జయలలితతో నేను ఉన్నాను.

## అందమైన విగ్రహం! అరుదైన నిగ్రహం!

శోభన్‌బాబు సెట్‌లోకొస్తున్నాడని తెలిస్తే చాలు... సందడి మొదలయ్యేది. శోభన్ అంటాన్ని హీరోయిన్లు సైతం రెప్పార్పకుండా చూసిన సందర్భాలు తెలుసు. ఆయనతో హీరోయిన్‌గా నటిస్తున్నవారు మరో సినిమా చేయాలనీ, నటించని వాళ్లు తప్పకుండా శోభన్‌తో నటించే ఛాన్స్ కొట్టేయాలనీ ఆరాటపడేవారు. అంత గొప్ప విగ్రహం, వ్యక్తిత్వం శోభన్‌బాబుది. ఎంత కలుపుగోలుతనంగా ఉంటాడో, వర్క్ విషయంలో అంతే క్రమశిక్షణతో స్ట్రిక్ట్‌గా ఉంటాడు. ఖైదీబాబాయ్ షూట్‌లో సంఘటన ఒకటి చెబుతాను. ఆ షూటింగ్‌లో షావుకారు జానకి కూడా ఉంది. జానకి ఉందంటే లంచ్ బ్రేక్ కోసం యూనిట్ మొత్తం ఎదురుచూడటం పరిపాటి. ఆమె కేరియర్‌లో తీసుకొచ్చే స్పెషల్ డిషెస్ కోసం, ఆ రోజు శోభన్‌బాబు...

"చిక్కెన్లు, మటన్లూ తుమ్మెదా... రొయ్యలూ, చేపలూ తుమ్మెదా మా పంతులమ్మ తెచ్చిందీ తుమ్మెదా!" అంటూ ఆట పట్టించాడు ఆమెదైన 'పాండవులూ...' పాటస్టైల్‌లో. కానీ ఆయన మాత్రం ఒక్క 'పీస్' అయినా ముట్టుకొనేవాడు కాదు. భోజనం విషయంలో అంత కఠినమైన నియమం ఉండేది. సలాడ్స్, పెరుగన్నం, అంతే!

## దర్శకులతో హీరో

శోభన్ పట్ల దర్శకులకూ క్రేజ్ ఉండేది. కళా తపస్వి కె.విశ్వనాథ్, దాసరి, బాపు-రమణ, పిసి రెడ్డి, చెన్నపరెడ్డి, లెనిన్‌బాబు, కోదండరామిరెడ్డి, హేమాంబధరరావు, రాఘవేంద్రరావు, లక్ష్మీదీపక్, రాజాచంద్ర, కోడిరామకృష్ణ, కట్టా సుబ్బరావు లాంటి దర్శకులందరూ శోభన్‌తో పనిచేయడం తమకెంతో హాయిగా ఉంటుందని కితాబునిచ్చినవారే! దర్శకుల పట్ల బాధ్యతగల విద్యార్థిలా.. క్రమశిక్షణ గల విద్యార్థిలా, ప్రియశిష్యుడులా మసలుకొనేవాడు, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకునేవాడు కాదు! ఎవరికి వారు నా హీరో అంటే నా హీరో సగర్వంగా చెప్పకునే స్థాయికి ఎదిగాడు. శోభన్‌బాబు. స్టార్‌డమ్ సంపాదించిన తరువాత హీమాన్, ఆమాన్ లాంటి

అతిశయోక్తులకన్నా నటభూషణుడు అనే బిరుదును మాత్రమే స్వీకరించడానికి ఇష్టపడేవాడు. మొట్టమొదటి అలంకరించిన బిరుదు నగభూషణుడే!

ఎస్.పి. కోదండపాణికి ఎస్‌పి బాలు ఎలాగో... విక్టరీ మధుసూదన రావుకు శోభన్‌బాబు అలాగ, 'వీరాభిమన్యు' చిత్రంతో పెనవేసుకున్న వారి అనుబంధం మనుషులు మారాలి, కళ్యాణమంటపం లాంటి సంచలన చిత్రాల నిర్మాణానికి దారితీసింది. అయితే 'జేబుదొంగ' చిత్రం నిర్మాణానికి ముందు ఓ తమాషా జరిగింది. ఆనాడు డైరెక్టర్‌గారంటే చండశాసనుడు. పైగా ఈయన ఎంతటి వారినైనా నోటికొచ్చినట్లు తిట్టేసేవాడు. హీరో అయినా... హీరోయిన్ అయినా.. శోభన్‌బాబు వినమ్రంగా "మీరు సెట్‌లో తిట్టనంటే ఈ చిత్రంలో చేస్తాను. లేకపోతే చెయ్యను! " అంటూ చెప్పేడు... భయపడుతూనే. అయితే పుత్ర వాత్సల్యంతో శోభన్‌ను దగ్గరకు తీసుకొని 'అలాగే' అంటూ హత్తుకున్నాడు. అది ఆస్కార్ అవార్డు సాధించినంత తృప్తినిచ్చింది శోభన్‌బాబుకు. ఆ మాట చెబుతూ ఎంత సంబర పడిపోయేవాడో..! శోభన్ మాటల్లో చెప్పాలంటే 'డైరెక్టర్‌గారు నాకు సింహస్వప్నం! డైరెక్టర్ గారికి నేను సుందర స్వప్నం!"

## 'దాసరి' పట్ల అపార నమ్మకం

దాసరి నారాయణరావు దర్శకత్వంలో బలిపీఠం, గోరింటాకు, స్వయంవరం, దీపారాధన, కృష్ణార్జునులు, చిత్రాలు చేశారు. 'దాసరి'ని ఎప్పుడూ స్క్రిప్ట్ అడిగేవాడు కాదు. దానికో ఫ్లాష్‌బ్యాక్ ఉంది. ఇది ప్రతాప్ రాఘవ చెప్పేవాడు. 'తాతామనవడు' చిత్రంలో అసలు శోభన్ చేయాల్సింది. అయితే దర్శకుడు దాసరి కొత్తవాడని, రాఘవతో తెగేసి చెప్పేశాడు. "దయచేసి నాతో ఎక్స్‌పరిమెంట్ చేయవద్దు. అనుభవం లేని కొత్త దర్శకుడు ఏం తీస్తాడో తేలీదు. తర్వా పిక్చరు చేద్దాం!" అంటూ తప్పించుకున్నాడు. అయితే ఆ చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే! ఆ తర్వాత శోభన్‌బాబు చాలా బాధపడ్డాడు. దాసరి చిత్రం అంటే కళ్లు మూసుకుని ఒప్పుకునేవాడు. తర్వాతి కాలంలో ఇద్దరూ బావా బావమరుదుల్లా మసలుకున్నారు. వీరిద్దరూ సెట్‌లో ఉంటే నవ్వులే నవ్వులు... సందడిగా ఉండేది.

## సంచలన ప్రకటన

ఒకరోజు సడన్‌గా 'నేను ఆరు గంటల తరువాత వర్క్ చేయను, ఆదివారాలు పనిచేయను' అని ప్రకటించారు. ఇండస్ట్రీ రౌండ్ దక్లాక్... రోజుకు మూడు షిఫ్టులు పనిచేస్తున్న రోజులు. అందరూ ఆశ్చర్యపోయారు. అంతే! సాయంత్రం అయిదు యాభై అయిదు నిమిషాలకు విగ్గు తీయవలసిందే! యూనిట్ అందర్నీ పరామర్శించి, ఆరూ అయిదుకు కారు ఇంటికేసి పరుగులు తీయవలసిందే! చాలా మందికి మింగుడు పడలేదు. ఈ షరతులకు సమ్మతించినవాడే ఆయనతో సినిమాలు చేశారు. అలా చేసినవారంతా సేఫ్టిగా ఉన్నారు.

## ఇంటగెలిచి రచ్చగెలిచాడు.

సాధారణంగా సినీ హీరోలు పర్సనల్ లైఫ్‌ను, కుటుంబాన్నీ మిస్సవుతారు. సమయం దొరకదు. వెనక్కు

తిరిగి చూసేసరికి కుటుంబం చిన్నాభిన్నమవుతుంది. శోభన్ ముందు ఇంటిని చక్కబెట్టుకున్నాడు. భవిష్యత్ ప్రణాళికలు వేసుకుని ఆర్థికంగా ఏ హీరో సాధించలేని స్థాయిని చేరుకున్నాడు. పిల్లలు.. అబ్బాయి కరుణాశేషు, అమ్మాయిలు, మృదుల, ప్రశాంతి, నివేదితలను మార్గదర్శకంగా తీర్చిదిద్దాడు. పిల్లలే కాదు. తనను నమ్ముకున్న వారందరినీ అదుకున్నాడు. తన జీవితంలో తనకు సహాయ పడిన ఏ ఒక్కర్నీ శోభన్ మరిచిపోలేదు. ఏ ఒక్కరికీ ఇసుమంతైనా రుణపడకుండా చక్రవడ్డీలతో చెల్లించి, వారంతా సుఖశాంతులతో ఉండే అవకాశం కల్పించి, ఆప్తులైనవారందరికీ కొండంత అండయ్యాడు. శోభన్‌కు ఆడంబరాలు ఇష్టం ఉండవు. గుప్తదానాలు చేసేవాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2128**

* * *